విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా



## విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు: జేసీ

**విశాలాంధ్ర- బుచ్చిరెడ్డిపాలెం:** మండలంలోని దామర మడుగు-1,2 సచివా లయాలను జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. సచివాలయంలో పలు రికార్డులను పరిశీలించారు.ఇళ్ల నిర్మాణాలు, పెన్షన్ల పంపిణీ, ఇతర సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలను అడిగి తెలుసు కున్నారు.మండలంలో జరుగుతున్న భూముల రీసర్వే గురించి రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా పని చేయాలని సిబ్బందిని ఆదేశించారు.విధుల్లో ఆలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలపై దృష్టి సారించి అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నరసింహారావు, తహశీల్దార్ ప్రమీల, సచివాలయం,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జడ్పీ చైర్‌పర్సన్

**విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు:** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధి లోని పాత వెల్లంటి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలను జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పిల్లలతో మమేకమై అక్కడ వసతులను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఏ సమస్యలున్న తమ దృష్టికి తీసుకు రావాలని ఈ సందర్భంగా ఆమె కోరారు అనంతరం పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన కావలి డిఎస్పీ

**విశాలాంధ్ర - కావలి :** సబ్ డివిజన్ డిఎస్పీ గా ఎం.వెంకట రమణ గురువారం బాధ్యతలు చేపట్టారు. తిరుపతి లో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ గా పనిచేసిన వెంకట రమణ సాధారణ బదిలీల్లో భాగంగా కావలి కి బదిలీ పై వచ్చారు. గతంలో ఉన్న డిఎస్పీ దేవరకొండ ప్రసాద్ కు ఏఎస్పీ గా ప్రమోషన్ రావడంతో కర్నూలు జిల్లాకు బదిలీ పై వెళ్లారు. కందుకూరు డిఎస్పీ కండే వెంకటేశ్వర్లు ఇటీవలి కాలంలో కావలి ఇంచార్జి డీఎస్పీగా కొనసాగారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకట రమణ మాట్లాడుతూ సబ్ డివిజన్ లో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

## జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక

**విశాలాంధ్ర- అనుమసముద్రంపేట:** ఆత్మకూర్ లో జరిగిన క్రీడా పోటీల్లో ఏఎస్పేట కేజీబీవీ విద్యార్థినిలు జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారని కేజీబీవీ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్లో మండల స్థాయిలో, నవంబర్ 7 ,8 ,9 తేదీల్లో నియోజకవర్గ స్థాయిలో పోటీలు జరిగాయని తెలిపారు. అండర్ 14 యోగాలో మధుప్రియ, పద్మప్రియ, లావణ్య ఎంఎ కయ్యారని, 100 మీటర్ల పరుగు పందెంలో కీర్తి, శైలజాలు మొదటి స్థానంలో, షాట్ పుట్‌లోకావ్య మూడో స్థానంలో నిలిచిందని తెలిపారు. అండర్ 17 యోగాలో మధుప్రియ, జావెలిన్ త్రో లో లావణ్య మొదటి స్థానంలో నిలిచారన్నారు. 200 మీటర్ల పరుగు పందెంలో హర్షిని జావెలిన్త్రో లో సంధ్య డిస్కస్ త్రోలో వైష్ణవి విజయం సాధించారని తెలిపారు. జిల్లాస్థాయిలో జరగనున్న క్రీడా పోటీల్లో విజేతలైన విద్యార్థినిలు పాల్గొంటారని తెలిపారు.

## డీఎస్పీ శ్రీనివాసులురెడ్డి బాధ్యతల స్వీకరణ

**విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు:** నెల్లూరు నగర డిఎస్పీగా శ్రీనివాసులు రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరు ఇస్కాన్ సిటీలో మాజీ మంత్రి నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ తో గురువారం సాయంత్రం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా స్థానికంగా పలు అంశాలను చర్చించారు.

**విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు:** నెల్లూరు నగర డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసులు రెడ్డి గురువారం సాయంత్రం మర్యాద పూర్వకంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తో రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేగా పుష్పగుచ్చం అందజేశారు.

## మేకపాటి కలిసిన కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి

**విశాలాంధ్ర- ఉదయగిరి:** ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కలిశారు. గురువారం స్థానిక వైసీపీ క్యాంపు కార్యాలయంలో ఉదయగిరి ఎమ్మెల్యేను కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కలిశారు. అనంతరం పలు అంశాలపై సుదీర్ఘ చర్చలు చేశారు. అనంతరం ఉదయగిరి సెబ్ కార్యాలయ అధికారి ఎం. రవీంద్రబాబు బాధ్యతలు చేపట్టి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముర్తుజా హుస్సేన్ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## బాధితులను ఆదుకోవటం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలి

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూ రు:** బాధితుల ను ఆదు కోవ టం ప్రతి ఒక్కరూ బా ధ్యతగా స్వీకరించాలని అని పబ్లిసిటీ ఆఫీసర్ నాగ సాయి సూరి అన్నారు. గురువారం కొండ పాలెం ఆ బైండింగ్ చర్చిలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్య బాధిత చిన్నారులకు ప్రభుత్వం ఉచితంగా మందులు అందజేస్తుందని అయితే వారికి కావల్సిన న్యూట్రిషన్ ఫుడ్ ను అందజేస్తున్న చర్చి నిర్వాహకులు నిర్మల్ కుమార్ ను ఆయన అభినందించారు. చిన్నారులు కలత చెందకుండా ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని అదే విధంగా ఉన్నత చదువులు చదవాలని ఆయన కోరారు . నిరాశ నిస్పృహలకు లోను కాకుండా చదువుతో పాటు ఇతర సాహితీ సాంస్కృతిక కార్యక్రమాల్లో ముందుకు పోవాలని ఆయన సూచిం చారు. నిర్మల్ కుమార్ మాట్లాడుతూ తమ సంస్థ ప్రకృతి వైపరీత్యాలు జరిగిన పుడు ప్రజలను ఆదుకునేందుకు అన్ని విధాలా కృషి చేశామన్నారు .మదర్ థెరిస్సా స్ఫూర్తితో తాము సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు న్యూట్రిషన్ ఫుడ్ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జయప్రకాశ్ గీత చక్రవర్తి ధర్మారావు పాల్గొన్నారు.

## వైసీపీ నేత కుటుంబానికి పరామర్శ

**విశాలాంధ్ర- మర్రిపాడు:** మర్రిపా డు మండలం కంప సముద్రం గ్రామంలో గురువా రం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డిలు పర్యటించారు. ఇటీవల మృతి చెందిన వైసీపీ నేత చెన్నూ శ్రీధర్ రెడ్డి మాతృమూర్తి చేన్న భారతమ్మ పెద్దకర్మ కార్య క్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట స్థానిక వైసిపి నేతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంత్రి జన్మదిన సందర్భంగా అన్నదానం

**విశాలాంధ్ర-మనుబోలు:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కేంద్ర మైన మనుబోలు పద్మావతి సూపర్ మార్కెట్ ఆధ్వర్యం లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా కేక్ కట్ చేసి గూడూరు ఏరియా హాస్పిటల్ వారిచే రక్తదానం చేశారు. సుమారు 30 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అజయ్ కుమార్ రెడ్డి, దాసరి భాస్కర్ గౌడ్, పాల్గొని మాట్లాడుతూ సర్వేపల్లి ముద్దుబిడ్డ ప్రజా సేవ కుడు వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని పద్మావతి సూపర్ మార్కెట్ వాళ్ళు సేవా కార్యక్రమాలు చేయడం అభినంద నీయం అన్నారు. పేదలకు అండగా నిలుస్తున్న మంత్రి కాకాని మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో సుధీర్, అంకయ్య ,రమణయ్య, వెంకట రమణయ్య పాల్గొన్నారు.

## నెల్లూరు రూరల్‌కు పట్టిన గ్రహణం త్వరలో వీడుతుంది: టీడీపీ

**విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు:** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రాజకీయ విన్యాసాలు జరుగుతున్నాయని, టిడిపి నేతలు కార్యకర్తలపై దాడి చేసి తిరిగి అక్రమ కేసులు బనాయిస్తున్నారని వీటికి సరైన సమాధానం చెబుతామని టిడిపి నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ హెచ్చరించారు. నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం నెల్లూరు రూరల్ మరియు నగర నియోజకవర్గ నేతలతో మాజీ మంత్రివర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ అబ్దుల్ అజీజ్, నగర నియోజకవర్గ ఇన్చార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డిలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ జరిగిన పరిణామాలని జగన్నాటకంలో భాగమని ఈ నాటకాలతో ఎవరూ భయభ్రాంతులకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. నిన్న వచ్చిన గ్రహణం కొద్దిసేపు మాత్రమే ఉందని తర్వాత గ్రహణం వీడిందని అలాగే రూరల్ నియోజకవర్గానికి పట్టిన గ్రహణం కూడా త్వరలో వీడబోతుందని జోష్యం చెప్పారు. ప్రజలకు సహాయం చేయాల్సిన పోలీసులే రాజకీయ నాయకులతో చేతులు కలిపి అక్రమ కేసులు బనాయించే పరిస్థితికి దిగజారారని అన్నారు. పోలీసు వ్యవస్థ అన్యాయమైపోయిందని నిర్వీర్యం అయి పోయిందని ఆడపిల్లలకు రక్షణ కల్పించలేని స్థితికి దిగజారిపోయిందని ఎద్దేవా చేశారు.

## పట్టణ అభివృద్ధి చేస్తా ఎమ్మెల్యే: మేకపాటి

**విశాలాంధ్ర- ఉదయగిరి:** పట్టణ అభివృద్ధి చెందాలంటే వస్తున్న జాతీయ రహదారి అనుసంద రహదారులకు పట్టణ దుకాణదారులు సహకరించాలని అభివృద్ధిని చేసి చూపిస్తాని ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి వెల్లడించారు. గురువారం స్థానిక బస్టాండ్ సెంటర్లో ఆయన పంచాయతీ కార్యదర్శి ఆర్ నరసయ్య ఉపసర్పంచ్ ముర్తుజా హుస్సేన్ తో బస్టాండ్ సెంటర్ ను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉదయగిరి పట్టణంలో జాతీయ రహదారి నూతనంగా నిర్మించబోతున్న సందర్భంగా జాతీయ రహదారికి అనుసంధానంగా పట్టణంలోని గండిపాలెం సీతారాం పురం మార్గం వైపు ఉండే రోడ్లు వెడల్పుకు చర్యలు చేపడుతున్నామని అందుకు దుకాణ యాజమానులు పట్టణ ప్రజలు సహకరించాలని ఇతర ప్రాంతాలకు వలసలు నివారణ ముఖ్యంగా అనేకమంది ఉపాధి దొరుకుతుందని వివరించారు. దానితో పట్టణం మరింత అభివృద్ధి చెందు తుందని సర్వే చేపట్టే అధికారులకు ప్రతి ఒక్కరు సహక రించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే అధికారులు నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, మాజీ సర్పంచ్ ఓబుల్ రెడ్డి తదితర వైసిపి నాయకులు దుకాణ యాజమానులు పాల్గొన్నారు.

## అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:** నెల్లూరు నగరంలోని 44వ డివిజన్ బారకాసు సెంటర్ లోని లంగర్ ఖానా వద్ద రూ.1.05 కోట్లతో నూతనంగా నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ను నగర శాసనసభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్ గురువారం ప్రారంభించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైద్య సేవలు ప్రజలకు మరింత దగ్గరగా అందించే విధంగా అర్బన్ హెల్త్ సెంటర్లను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎం.డి. ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్ నీలి రాఘవరావు, జిల్లా వైద్యశాఖాధికారి పెంచలయ్య, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత, వైసీపీ నాయకులు, పాల్గొన్నారు.

## టీడీపీ తెలంగాణ అధ్యక్షునికి అభినందనలు

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:** తెలంగాణ రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ని వారి స్వగృహంలో నెల్లూరు గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్, నెల్లూరు పార్లమెంటు టీడీపీ మీడియా కోఆర్డినేటర్ జలదంకి సుధాకర్ మర్యాద పూర్వ కం గా కలిసి వారికి శు భాకాంక్షలు తెలియజేశారు.

## గురుకుల పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే

**విశాలాంధ్ర - కావలి :** ముసునూరులోని గురుకుల బాలికల ఉన్నత పాఠశాలను కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గురువా రం పరిశీలించారు. పాఠశాల లోని తరగతి గదులను పరిశీలించారు. గురుకుల పాఠశాలలో విద్యార్థినిలు 250 పైగా ఉన్నారని, తగిన గదులు లేక ఇబ్బందులు ఉన్నాయని పాఠశాల ప్రిన్సిపాల్ ఎమ్మెల్యే కు వివరించారు. నాడు-నేడు కింద మరి కొన్ని తరగతి గదులు పెంచేలా కృషి చేయాలని ఎమ్మెల్యే కి విన్నవించారు. ఎమ్మెల్యే విద్యార్థినులతో సరదాగా కాసేపు మాట్లాడారు. స్కూల్ బాగ్స్, యూనిఫామ్, షూస్ ఇచ్చారా? మధ్యాహ్నం, రాత్రి సమయంలో భోజనం ఎలా పెడుతున్నారు? అని అడిగారు. అన్ని సౌకర్యాలు కల్పిస్తు న్నారని విద్యార్థినిలు తెలిపారు. వీలైనంత త్వరగా ముసు నూరు గురుకుల పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానుఅని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిలు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అంకమ్మ ఆలయానికి విరాళం

**విశాలాంధ్ర-కందుకూరు:** కందుకూరు గ్రామదేవత, ఆదిపరాశక్తి, భక్తుల కొంగు బంగారమైన అంకమ్మ తల్లి ఆలయ పునర్ని ర్మాణం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి దృఢ సంక ల్పంతో, ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. ఆలయ నిర్మాణం శర వేగంగా అత్యంత అద్భుతంగా నిర్మాణం జరుగుతుంది. గురువారం కందుల నాగబ్రహ్మేంద్రస్వామి ధర్మపత్ని శారద కుమారులు దత్త సాయి మణికంఠ కోడలు నవీన జ్ఞానేశ్వర రూ 25116లు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎనిమిరెడ్డి వెంకటరెడ్డి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కమిషనర్

**విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరేషన్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి జన్మదినాన్ని పురస్క రించుకుని నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ హరిత శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక పొదలకూరు రోడ్డు లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో గురువారం మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అంద జేసి ఆయన ఉన్నతిని ఆకాంక్షించారు. అనంతరం నగర పాలక సంస్థ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను కమిషనర్ మంత్రికి వివరించారు.

## ఘనంగా మంత్రి కాకాణి జన్మదిన వేడుకలు

**విశాలాంధ్ర- తోటపల్లి గూడూరు:** రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువా రం తోటపల్లి గూడూరు మండలం ఇస్కపాలెం గ్రామంలోని కృపా అనాథ వృదుల ఆశ్రమంలో జరిగాయి. వైసీపీ మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విజయ డెయిరీ మాజీ చైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డి, ఏ ఎంసి డైరెక్టర్, జై ఉద్యమం జిల్లా అధ్యక్షులు మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, జెడ్పిటిసి శేషమ్మ, మాజీ జెడ్పిటిసి చిరంజీవి గౌడ్, ఎంపీటీసీ శ్రీనివాసులు, ఎంటీసీ సంధ్యారాణి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆశ్రమం లోని వృద్ధులకు దుస్తులు, పండ్లు, ఆహారం పంపిణీ చేశారు. మంత్రి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, అలాగే మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని సుధీర్ రెడ్డి, శంకరయ్య గౌడ్, సుబ్రహ్మణ్యం గౌడ్ లు ఆకాంక్షించారు. దీనికి ముందు ఎంపీపీ స్వర్ణలత, వైసీపీ నాయకులు గూడూరు విష్ణుమోహన్ రెడ్డి తదితరులు మంత్రి గోవర్ధన్ రెడ్డిని కలసి పుష్పగుచ్ఛమ్ అందజేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి కాకానికి చెరుకుమూడి వైసిపి నాయకుల జన్మదిన శుభాకాంక్షలు

**విశాలాంధ్ర- మనుబోలు:** మంత్రి కాకాణిని చెరుకుమూడి పంచాయతీ మాజీ సర్పంచ్ చాన్ బాషా, మోహన్ నాయుడు, మస్తానయ్య గురువారం ఆయన నివాసం కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువా కప్పి పూలమాలవేసి బోకే అందజేసి సత్కరించారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో మరిన్ని పదవులు అలంకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## గడపగడపకు విజయవంతం వైసిపి నాయకులకు ధన్యవాదాలు

**విశాలాంధ్ర-మనుబోలు:** మండల కేంద్ర మైన మనుబోలులో నాలుగు రోజులు పాటు గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన విషయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో మనుబోలు మండల వైసీపీ నాయకులు ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, మన్నెమాల సాయి మోహన్ రెడ్డి ,అజయ్ కుమార్ రెడ్డి, నెట్ కేఫ్ చైర్మన్ దాసరి భాస్కర్ గౌడ్, అధికారులు ,పంచాయతీ సిబ్బంది, పోలీసులు మండల వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు వైసిపి అభిమానులు తదితరులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని నాలుగు రోజులు పాటు అపూర్వ స్వాగతం పలికి గడప గడపలో మహిళలు మంగళ హారతులు ఇచ్చారని తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గ పెద్ద బిడ్డగా ఆయన సేవలను గుర్తించి ప్రతి ఒక్కరూ ఆదరించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు గౌడ్, మహేంద్ర గౌడ్ వెంకటరమణయ్య గౌడ్ పాల్గొన్నారు.

## మనుబోలులో మంత్రి కాకాణి బర్త్‌డే సంబరాలు

**విశాలాంధ్ర- మనుబోలు:** వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి బర్త్ డే సందర్భంగా గురువారం మనుబోలు లో సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా పిడూరు మాజీ సర్పంచ్ మన్నెమాల సాయిమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మనుబోలు బాలికల వసతి గృహంలో 70 మంది విద్యార్థులకు దుప్పట్లు, నోటు బుక్కులు, పంపిణీ చేశారు. వికలాంగ పాఠశాలలో 20 మంది విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. హైస్కూల్లో హౌసింగ్ ఏఈ రవికుమార్, వర్క్ ఇన్స్పెక్టర్లు శరత్ కుమార్, శ్రీనివాసులు, ఆధ్వర్యంలో వేయి మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు వేడుకగా నాయకులు ఎవరికి వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్టమూరు అజయ్ కుమార్ రెడ్డి ,నెట్ క్యాప్ చైర్మన్ దాసరి భాస్కర్ గౌడ్, మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, దువ్వూరు సుధాకర్ రెడ్డి ,కుడుముల వెంకట రమణయ్య గౌడ్, మధు రెడ్డి, కిషోర్ నాయుడు, పాల్గొన్నారు.

## సమాజ సేవకు పాటుపడే వ్యక్తి మంత్రి గోవర్ధనరెడ్డి

### జిల్లా రచయితల సంఘం ప్రశంస

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:** సమాజ సేవ కోసం పాటుపడే మహోన్నత వ్యక్తి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి గోవర్ధన్ రెడ్డి అని నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు అన్నారు. గురువారం కొండాయ పాళెం మున్సిపల్ స్కూల్లో జరిగిన గోవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ చైర్మన్గా దేశంలోనే తొలి స్థానం సంపాదించిన ఆదర్శప్రాయుడని కొనియా డారు. క్రీడాకారులకు సాహితీవేత్తలకు కళాకా రులకు పేదలకు ప్రతి ఒక్కరికి నిత్యం సహాయసహకారాలు అందించ డం లో అలసట ఎరుగని నిజమై న ప్రజా నాయకుడని ఆయన ప్రశం సించారు. జన్మదిన కార్యక్రమాన్ని అభిమా నులందరూ కలిసి ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. రాజకీయాల కతీతంగా ప్రజాసేవే ధ్యేయంగా పనిచేస్తున్న గోవర్ధన్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు బిస్కెట్లు చాక్లెట్లు పంపిణీ చేశారు. స్కూల్లో పూల చెట్లను నాటారు .రాష్ట్రంలో ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఎంపికైన స్కూల్ హెడ్మాస్టర్ భాస్కరరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పి ఎంపీ జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, ఎపియుడబ్ల్యుజె జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, విశాలాంధ్ర బ్యూరో దయాశంకర్, స్టేట్ స్మాల్ అండ్ మీడియా న్యూస్ పేపర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ కుమార్, ఈసీ మెంబర్ గోపీనాథ్, జిల్లా కార్యదర్శి జీ హనోక్ , రచయిత్రులు నజ్మా, గౌరి రామ్మోహన్ పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే వలేటివారిపాలెం రాక

**విశాలాంధ్ర- వలేటివారిపాలెం:** నేడు మండలంలోని వలేటివారిపాలెం తహశీల్దా ర్ కార్యాలయానికి స్థానికశాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి రానున్నారని మండలవైసీపీ నాయకులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం మండల వారీ పర్యటనలో భాగంగా నేడు ఉదయం 10గంటలకు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని అన్నారు. మండలంలోని ప్రజలు వారి వారి సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి ద్వారా పరిష్కరించుకోవాలని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

## మంత్రిని కలిసిన వైసిపి నాయకుడు ఏడం

**విశాలాంధ్ర- మనుబోలు:** వ్యవసాయ శాఖమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ని కలిసిన పేడూరు పాలెం వైసీపీ నాయకులు ఏడం మల్లికార్జున్ రెడ్డి గురువారం ఆయన నివాసం కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాకప్పి పూలమాల వేసి బోకే అందజేసి సత్కరించారు. నిండు నూరేళు ఆయురారోగ్యాలతో మరిన్ని పదవులు అలంకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## కార్తీక మాస లక్ష దీపోత్సవ ఏర్పాట్లు పరిశీలన

**విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:** నెల్లూరు నగరంలోని వి.ఆర్.సి. గ్రౌండ్స్ లో వి.పి.ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 11, 12, 13 తేదీలలో జరగనున్న కార్తీకమాస లక్ష దీపోత్సవ ఏర్పాట్లను నగర శాసనసభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్, అధికారులు, కమిటీ సభ్యులతో గురువారం కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎండి. ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్ వేలూరు మహేష్, 45వ డివిజన్ వైసీపీ ఇంచార్జి నేతాజీ సుబ్బారెడ్డి, జంగం కార్పొరేషన్ చైర్ పర్సన్ వావిలేటి ప్రసన్న, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## దుప్పట్లు పంపిణీ

**విశాలాంధ్ర- బుచ్చిరెడ్డిపాలెం:** హైదరాబాద్ వాస్తవ్యులు వ్యాపార వేత్తలు బండి లక్ష్మీ నరసారెడ్డి దంపతులు, బొల్లినేని హాజరత్ నాయుడు దంపతులు, వారి కుటుంబ సభ్యులు గురువారం దేవస్థానం లో స్వామి అమ్మవార్ల భక్తులకు సుమారు 600 దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు దంపతులు పాల్గొన్నారు.

## కారు ద్విచక్ర వాహనం ఢీ- తండ్రికొడుకులకు గాయాలు

**విశాలాంధ్ర- రాపూరు:** రాపూరు మండలం లోని వెపినాపి సబ్ స్టేషన్ వద్ద రాపూరు నుండి నెల్లూరు పోతున్న కారు ఏపి 26 ఎ వి 1903 నెల్లూరు వైపునుం డి రాపూరు కు వస్తున్న ద్విచక్ర వానం ఏపి 26 బిఎం5184 ఢీ కొంది. దీంతో ద్విచక్ర వాహన దారులు తండ్రికొడుకులు డ్యామ్ రోడ్డు పరిసర నివాస్థులైన నరసింహులు, నరేంద్రకు గాయాలు కావడం తండ్రి నరసిం హులుకుతో కాలు ఫ్యాక్చర్ అయింది. పొదలకూరు ప్రాథమి క ఆరోగ్య కేంద్రానికి తరలించినట్లు 108 సిబ్బంది తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

## చికిత్సలపై ఎన్‌సిసి క్యాడెట్ లకు అవగాహన

**విశాలాంధ్ర - కావలి :** ప్రతీ ఎన్.సి.సి క్యాడెట్ విపత్తు నిర్వహణ, ప్రాథమిక చికిత్సపై అవగాహన కలిగి ఉండాలని రెడ్ క్రాస్ విపత్తు నిర్వహణ శిక్షకులు డాక్టర్ కె.మాధవరెడ్డి అన్నారు. గురువారం ముసునూరులోని ఆర్ యస్ ఆర్ ఇంటర్నేషనల్ స్కూలులో నిర్వహిస్తున్న ఎన్.సి.సి కంబైన్డ్ యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ లో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విపత్తు నిర్వహణ, ప్రాథమిక చికిత్సలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధవరెడ్డి మానవ శరీరంలోని ముఖ్యభాగాలను తెలియజేసే మానవ కంకాళం, ఇతర ముఖ్య భాగాలను ప్రదర్శించి క్యాడెట్లు ఆపత్కాల పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో ప్రయోగపూర్వకంగా వివరించారు. కార్డియాక్ అరెస్ట్ జరిగినపుడు రక్తప్రసరణను కొనసాగించే సిపిఆర్ విధానాన్ని క్యాడెట్ల చేత చేయించారు. అత్యవసర పరిస్థితులలో వైద్య సిబ్బంది, 108 వాహనం వచ్చే లోపే ప్రాణాలను కాపాడే విధానాలను వివరించారు. ఈ సందర్భంగా క్యాంప్ కమాండెంట్ కల్నల్ ప్రవీణ్ కుమార్ పాండే డాక్టర్ మాధవరెడ్డిని ఘనంగా సత్కరించి, అత్యవసర వైద్య విధానాలను సులభతరంగా వివరించినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ సునీల్ కుమార్, సుబేదార్ మేజర్ రాజేష్, ఎన్.సి.సి అధికారులు బాలబ్రహ్మాచారి, షరీఫ్, మోహన్ రెడ్డి, ప్రసాద్, రెడ్ క్రాస్ సిబ్బంది పద్మావతి, మధుసూధన్ రెడ్డి, మిలటరీ సిబ్బంది పాల్గొన్నారు.

## వేమిరెడ్డి అభివృద్ధి ప్రదాత: ఎమ్మెల్యే

**విశాలాంధ్ర- కోవూరు:** సమాజం లో ధనవంతులు ఉంటారు కానీ,గొప్ప మనసున్న మహా రాజు అని, ప్రజలను ఆర్థికంగా ఆదుకోవడం లో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లాంటి వారు అరుదు అని, ఇందులో ఆయన ఒకరు, లేదు.. కాదు అన్న మాట ఆయన నోటితో రాదని అందుకే జిల్లా స్థాయిలో, కోట్లాది రూపాయలతో వాటర్ ప్లాంట్ ఏర్పాట్లు చేసి, ప్రజలు మన్ననలు పొందిన మహా రాజు అని వేగూరు గ్రామాన్ని దత్తత కు తీసుకోవడం పట్ల ఎమ్మెల్యే ప్రసన్న ధన్యవాదములు తెలిపారు. కోవూరు నియోజకవర్గం లు, ఎంపీ నిధులు నుండి 2కోట్లు 50లక్షలు రూపాయలు ఇచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. నిరంతరం ప్రజలు కష్టం అర్థం చేసుకొని బాధితులకు అండగా నిలిచి ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా నిలిచా రన్నారు. వేలాది కుటుంబం లను ఆదుకోవడవం జరిగింది అని ప్రసన్న తెలిపారు. ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాను ప్రకారం, నియోజకవర్గంలో ఇంతవరకు 31274 గడపలు తిరిగి, ప్రభుత్వం పథకాలు వివరించినట్లు తెలిపారు. గురువారం జోరున వర్షంలో ఎమ్మెల్యే ప్రసన్న, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పర్యటన సాగించడం పట్ల ప్రజలు హర్షం తెలిపారు. ఈ కార్యక్రమం లో వివిధ శాఖ అధికారులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## హక్కుల కోసం ప్రధానమంత్రిని డిమాండ్ చేయాలి

**విశాలాంధ్ర- సీతారాంపురం:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నం పర్యటన సందర్భంగా రాష్ట్రంలోని వైసీపీ నాయకులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రధానమంత్రిని రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వమని కోరాలని రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీ జడ్పీ చైర్మన్ చంచల్ బాబు యాదవ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి ని అడిగే సత్తా వైసీపీ నాయకులకు ఉందా ఆయన అన్నారు రాష్ట్రానికి ప్రత్యేక హోదా విశాఖ రైల్వే జోను విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకలను చేయొద్దని రాష్ట్రానికి విభజన హామీలను అమలు చేయాలని ప్రధానమంత్రి వద్ద డిమాండ్ చేయా లన్నారు. 2019 ఎన్నికలలో వైసీపీని గెలిపిస్తే 25 మంది పార్లమెంటు సభ్యులను గెలిపిస్తే కేంద్ర మెడ వంచైనా రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకువస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక హోదా గాని విభజన హామీలు గాని ఏ ఒక్కటి కేంద్రంపై ఒత్తిడి చేయకపోవడం ఎన్నికల హామీలను అమలు చేయకపోవడమే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి రాష్ట్ర అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే రాష్ట్రానికి రావలసిన ప్రత్యేక హోదా, విశాఖ రైల్వే జోన్ కడప స్టీల్ ప్లాంట్ విభజన హామీలను వెంటనే అమలు చేయాలని కేంద్రంపై ఒత్తిడి చేయాలని ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

## సీఎన్జీ సెగ్మెంటులోకి ప్రవేశించిన టయోటా కిర్లోస్కర్ మోటార్

**విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు:** తన కస్టమర్ - ఫస్ట్ ఫిలాసఫీకి అనుగుణంగా , టయోటా కిర్లోస్కర్ మోటార్ ( టీకేఎం ) సీఎన్జీ సెగ్మెంట్లోకి తన ప్రవేశాన్ని ప్రకటించింది . తద్వారా టయోటా గ్లాంజాస్ , అర్బన్ క్రూయిజర్ హైరైడర్ మోడల్

లైనప్ రెండింటిలోనూ వినియోగదారులు ఎంచుకోవడానికి మరిన్ని మోడళ్లను అందిస్తుంది . కస్టమర్లు ఎంచుకోవడానికి ఎకో ఫ్రెండ్లీ , చౌకైన ఆప్షన్లను అంది స్తుంది. తద్వారా , భారతీయ వినియోగదారులు వివిధ రకాల రవాణా అవస రాలను తీరుస్తుంది. ఈ సందర్భంగా టీకేఎం సేల్స్ , స్ట్రాటజిక్ మార్కెటింగ్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ మాట్లాడుతూ , 'కస్టమర్ కేంద్రంగా ఉండే కంపెనీ కావడం వల్ల , కస్టమర్ల ఆసక్తికి పెద్దపీట వేయడాన్ని టీకేఎం విశ్వసిస్తుంది . టయోటా వద్ద మా లక్ష్యం ఎప్పుడూ కస్టమర్ల ఆకాంక్షలపై స్పష్టమైన దృష్టి సారించడం ద్వారా, మా కస్టమర్లకు అత్యంత ఆచరణీ యమైన ఉత్పత్తులు , సేవలను అందించడం ద్వారా మార్కెట్ అవసరాలను తీర్చడమే . అదే దార్శనికతను దృష్టిలో ఉంచుకొని , సీఎన్జీ సెగ్మెంట్లో మా ప్రవేశాన్ని ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాము . మా అత్యంత డిమాండ్ ఉన్న రెండు మోడళ్ల టయోటా గ్లాంజా , అర్బన్ క్రూయిజర్ హైరైడర్ కోసం సీఎన్జీ వేరియంట్లలో డ్రైవింగ్ అందిస్తున్నాము . ఈ కొత్త మోడళ్లతో మా కస్టమర్లు ఎంచుకోవడానికి మార్కెట్ లో మరిన్ని ఆప్షన్లను పొందుతారని మేం విశ్వసిస్తున్నాం. తద్వారా ' అందరికీ మొబిలిటీ ' అనే మా తత్వాన్ని పునరుద్ఘాటిస్తున్నాం . టయోటా వాహనాన్ని సొంతం చేసుకునే ఆనందంతో పాటు , మా వినియోగదారులు తక్కువ నిర్వహణ ఖర్చు , టయోటా వాహనాలు అందించే పూర్తి మానసిక ప్రశాంతతతో కూడా ప్రయోజనం పొందుతారు.

## క్షేత్ర సందర్శనలు విద్యార్థులకు సామాజిక అవగాహన

**విశాలాంధ్ర-కందుకూరు:** క్షేత్ర సందర్శ నలు,వర్క్ షాపుల నిర్వహణ ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థుల విజయానికి మూల కారణమని విద్యారు లు ఘంటా పధంగా చెబుతున్నారు. ఎలక్ట్రికల్ విద్యార్థులు కందుకూరు లోని కేంద్ర పొగాకు పరిశోధన కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా వారి అనుభవాలను గురువారం సహచర విద్యార్థులతో పంచుకున్నారని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య పేర్కొన్నారు. వ్యవసాయంలో మూలాధారమైన నాణ్యమైన విత్తనాల తయారీ,నర్సరీ పెంపకం అంతర పంటల సాగు అంశాలను శాస్త్రవేత్తలు తమకు ప్రత్యక్షంగా క్షేత్రంలో చూపించారని సీనియర్ విద్యార్థులు అఖిల్,స్పందన ఫస్ట్ ఇయర్ విద్యార్థులు కావేరి, మణికుమారిలు వివరించారు. అలాగే వివిధ వ్యవసాయ పరికరాల వినియోగాన్ని ప్రయోగాత్మకంగా చూపించారని వారు చెప్పారు. నీటి ఫిల్టరేషన్, పరిశుద్ధం అవుతున్న తీరును కూడా తాము చూడగలిగామన్నారు. వర్షపు నీటి నిల్వల పొదుపు ప్రక్రియకు సిటి ఆర్ఐ లో ఏర్పాటు చేసిన కొలనులు, సోలార్ పంపింగ్ విధానం అధికారులు చేసి చూపించారని విద్యార్థులు వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రంలో కూడా అధికారులు వివిధ కార్యక్రమాలను తిలకింప చేశారన్నారు. వాతావరణ కేంద్రాన్ని, రైతుల శిక్షణ కేంద్రాన్ని పనిచేసే తీరును అధికారులు ఉదాహరించారని విద్యార్థులు పేర్కొన్నారు. ఇటువంటి క్షేత్ర ప్రదర్శనలు విద్యార్థులకు సామాజిక అవగాహన పెంపొందిస్తాయని కాలేజీ అకడమిక్ ఇన్ చార్జ్ ఎస్.ఎం.మీరావాలి స్పష్టం చేశారు.సిటీ ఆర్ఐ ఇన్ ఛార్జ్ అనురాధ తమ విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహానిచ్చారని ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**CHANGE OF NAME**

I, KAKUMANI SOBHANA BABU S/o KAKUMANI PEDDAIAH (Old Name) Bearing Passport No.J9810978 resident of D.No. 11-247,Srinivasapuram, Santhapeta,Nellore,SPSR Nellore Dt.(A.P) Shall henceforth be known as
**KAKUMANI SOBHAN BABU**
S/o KAKUMANI PEDDAIAH
(New Name)

**CHANGE OF NAME**

I, KAKUMANI JITHENDRAMANI W/o KAKUMANI SOBHANA BABU (Old Name) Bearing Passport No.K1412863 resident of D.No.11-247,Srinivasapuram, Santhapeta, Nellore, SPSR Nellore Dt.(A.P) Shall henceforth be known as
**KAKUMANI JITENDRAMANI**
W/o KAKUMANI SOBHAN BABU
(New Name)

## పేదలకు అత్యాధునిక వైద్య సేవలే లక్ష్యం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నెల్లూరు (కార్పొరేషన్): నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని పేద ప్రజలందరికీ అత్యాధునిక వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా 'పట్టణ ఆరోగ్య కేంద్రాల' నిర్మాణం జరుగు తోందని నగర శాసన సభ్యులు డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్ వెల్లడించారు. స్థానిక 44 వ డివిజన్ కలెక్టరేట్ సమీపంలో నూతనంగా నగర పాలక సంస్థ నిర్మించిన పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పరిధిలో లేని కొన్ని వ్యాధులను సైతం పథకంలో చేర్చి పేదలందరికీ ఆరోగ్య భద్రత కల్పిస్తున్నామని తెలిపారు. సాధారణ చెక్ అప్ ల తో పాటు అవసరమైన అన్ని మందులను ఉచితంగా అందజేసి ప్రజలపై ఆర్థిక భారం లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. వయో వృద్ధులు, వికలాంగులు, అనారోగ్యంతో ఉన్న చిన్నారులు స్థానిక ఆరోగ్య కేంద్రాలను సందర్శిం చి అనుభవజ్ఞులైన వైద్యులతో వైద్య సహాయం పొందాలని సూచించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో ఎమ్మెల్యే మొక్కను నాటి సంరక్షించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్ర మంలో నగర పాలక సంస్థ కమిషనర్ హరిత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పెంచలయ్య, నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్లు నీలి రాఘవ రావు, పోట్లూరి రామకృష్ణ, ముదిరెడ్డి వేదవతమ్మ, షేక్ సఫియా బేగం, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ సంపత్ కుమార్, ఈ.ఈ చంద్రయ్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్ద ఎత్తున క్రీడల స్టేడియం పునర్నిర్మాణం ఆనందదాయకం: మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సోషల్ మీడియా మాయలో పడి క్రీడలను మరచి పోతున్న సమయంలో పెద్ద ఎత్తున స్టేడియంను పునర్ నిర్మిం చడం సంతోషదాయకమని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం ముత్తుకూరు మండల కేంద్రంలో పునర్ నిర్మించిన వాలీబాల్ క్రీడా ప్రాంగణం, కె జి ఆర్ వాలీబాల్ టోర్నమెంటును కలెక్టర్ కెవియన్ చక్రధర్ బాబు, ఎస్పి విజయ రావు లతో కలసి మంత్రి కాకాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. క్రీడా పోటీలకు జాతీయ స్థాయిలో ఆతిథ్యం ఇచ్చిన జిల్లా మనదన్నారు. రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశంతో జగనన్న క్రీడా సంబరాలు పేరుతో 50 లక్షల ప్రైజ్ మనీ తో త్వరలో ప్రారంభిస్తున్నామన్నారు. ఆయా క్రీడా మైదానాలలో మౌలిక సదుపాయాలు కల్పించి క్రీడాకారులు మెరుగ్గా రాణించ డానికి కృషి చేస్తున్నామన్నారు. మత్స్యకారులు ఎక్కువగా నివసించే ముత్తుకూరు గ్రామంలో క్రీడలను ప్రోత్సహిస్తూ క్రీడా ప్రాంగణాన్ని నిర్మించడం జరిగిందన్నారు. గెలుపు ఓటములను సమానంగా చూస్తూ నిజజీవితంలో వచ్చే ఆటుపోట్లను ఎదుర్కొనేలా మానసిక ధైర్యం కలిగి ఉండాలని యువతకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చక్రధర్ బాబు మాట్లాడుతూ ఉన్నత ప్రమాణాలతో కూడిన స్టేడియం నిర్మాణానికి అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేశారన్నారు. క్రీడా ప్రాంగణాన్ని అపురూపంగా తీర్చిదిద్దటంలో ప్రధాన కృషిచేసిన స్థానిక ఎస్సై శివ కృష్ణారెడ్డి సేవలను కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగులు పనిచేసే ప్రాంతంలో ప్రజలతో మమేకమైనప్పుడే వారి సమస్యలు తెలుస్తాయన్నారు. జిల్లా ఎస్పీ విజయ రావు మాట్లాడుతూ మానసికంగా శారీరకంగా మనిషి ఎదుగుదలకు క్రీడలు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఆర్ డి ఓ మాలోల యం పి పి సుగుణమ్మ, యంపిడిఓ ప్రత్యూష, స్థానిక నాయకులు మెట్టు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## జోరు వర్షం లోనూ ఆగని పవనన్న ప్రజాబాట

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: నెల్లూరు సిటీ నియోజక వర్గంలో జనసేన నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా పవనన్న ప్రజాబాట నిర్వహిస్తున్నారు. గురువారం 178వ రోజున 42వ డివిజన్ ఖుద్దూస్ నగర్ సిటిజన్ స్కూల్ ప్రాంతంలో జోరు వర్షంలోనూ ఆగకుండా సాగారు. ఇక్కడ ప్రతి ఇంటికీ తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారం దిశగా పోరాడుతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిగా చేసుకోవాలనే సంకల్పంతో ఆరు నెలల క్రిందట ప్రారంభమైన పవనన్న ప్రజాబాటని నెల్లూరు సిటీ నియోజకవర్గ ప్రజల అపూర్వ ఆదరణతో నిరాటంకంగా, నిర్విరామంగా జరుపుతున్నామని అన్నారు. జోరు వర్షంలోనూ తాము వస్తుంటే ప్రజలు తమ ఇంటి బిడ్డగా తమను ఆహ్వానిస్తున్నారని, సమస్యలను ఏకరువు పెడుతున్నారని తెలిపారు. ప్రజల నుండి తెలుసుకుంటున్న ప్రతి సమస్యని స్థానిక డివిజన్ జనసేన నాయకులు సంబంధిత వార్డు సచివాలయాల దృష్టికి తీసుకెళ్తున్నారని, అక్కడ కూడా పరిష్కారం వాటి పట్ల తాము ప్రత్యేక దృష్టి పెట్టినట్టు వివరించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరి ఆశీస్సులతో నెల్లూరు సిటీ నియోజకవర్గంలో గెలిచేది జనసేననే అని, ఈ వైసీపీ ప్రభుత్వంలో పరిష్కారం కాని ప్రతి సమస్యకి తాను పరిష్కారం చూపుతానని, అండగా నిలవాలని ప్రజలను కేతంరెడ్డి వినోద్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల గుర్తింపులో నిర్లక్ష్యం వద్దు: ఎంపీపీ

విశాలాంధ్ర- అనుమసముద్రంపేట: గ్రామాల్లో ఉన్న ప్రజా సమస్యలను గడపగడపకు వెళ్లి వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, అధికారులు గుర్తించాలని నిర్లక్ష్యం వహించ వద్దని ఎంపీపీ బి పద్మజా రెడ్డి సూచించారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి ఆదేశాల మేరకు ఏ ఎస్‌పేట మండలంలోని శ్రీకొలను జమ్మవరం గ్రామాలలో ని సచివాలయాల పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పై రివ్యూ సమావేశాలు నిర్వహించారు. గ్రామ ప్రజలకు ఉన్న సమస్యలను వారి ఇళ్ల వద్దకు వెళ్లి అడిగి తెలుసుకోవాలని వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీపీ కోరారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి త్వరలో ఆయా గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. ఏ ఎస్ పేట మండలం ను సమస్యలు లేని మండలం గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సమీక్ష సమావేశాల్లో ఎంపీడీవో ఎం భాస్కర్, ఈవో ఆర్ డి ప్రసాదు, నాయకులు సచివాలయం ఉద్యోగులు వాలంటీర్లు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులలో వార్డు సభ్యుల ప్రోత్సాహం

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మేజర్ పంచాయతీ లో వార్డు సభ్యులు కార్మికులతో ప్రత్యక్ష పర్యవేక్షణలో వీధుల్లో, మురికి కాలువలలో చెత్తను తొలగించడం దగ్గరుండి చేయించడం నిర్వహిస్తున్నారు. ప్రత్యేకంగా 7 వార్డు సభ్యురాలు సయ్యద్ అరీఫా వార్డులో నిరంతర పారిశుధ్యమే కాకుండా వార్డులోని ప్రజలు సమస్యలను కూడా తెలు సుకుని, పరిష్కరించే సమస్యలను పరిష్కరిస్తున్నారు. పంచాయతీకి సంబంధించిన పనులను త్వరితగతిన చేయిస్తున్న 7 వార్డు సభ్యురాలు ఆరీఫా ను వార్డు ప్రజలు ఆమె సేవలకు అభినందనలు తెలిపారు.

## స్కూల్స్ కళాశాలల యాజమాన్యంతో సమావేశం

విశాలాంధ్ర-కందుకూరు: మోటారు వాహనముల తనిఖీ అధికారి వారి కార్యాలయం లో కందుకూరు పరిధిలో గల స్కూల్స్ , కాలేజీ విద్యాసంస్థలకు సంబంధించిన యాజమాన్యాలతో మోటారు వాహనాల తనిఖీ అధికారి ఎస్ కే యండి రఫీ ఎంవిఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం స్కూల్ , కాలేజీ వాహనంలకు సంబందించిన పత్రాలను చెల్లుబాటులో వుండే విధంగా విద్యార్థులు వాహనంఎక్కునప్పుడు దిగునప్పుడు సంబంధిత డ్రైవర్ జాగ్రత్తగా గమనించి తగు జాగ్రతగా ఉండాలన్నారు. వాహనంలో పరిమితి మించి విద్యార్థులను తీసుకుని వెళ్ళరాదని, డ్రైవర్ కి సరియైన డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలన్నారు. సెల్ ఫోన్ లో మాట్లాడుతూ అధిక వేగంగా వాహనంను నడుపకూడదని సూచించారు. రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. విద్యాసంస్థల యాజమాన్యులకు 15 సంవత్సారాలు దాటినా లేక ఉపయోగం లేని వాహనంలు స్టాపేజి లేదా ఆర్.సి క్యాన్సిల్ చేయాలని తెలిపారు. ఈ నిబంధనలు పాటించని వారికి పై కఠినమైన చర్యలు తీసుకుని జరిమానాలు విధిస్తామన్నారు.

## పేదలకు వస్త్ర దానం

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: దమ్మాయ పాళెం గ్రామంలో గుండాల లక్ష్మమ్మ ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని వారి స్వగృహంలో గుండాల లక్ష్మమ్మ నరసయ్య స్మారక చారి టబుల్ ట్రస్ట్ వ్యవస్థాప అధ్యక్షులు గుండాల నరేంద్రబాబు దువ్వూరు వారి పాళెం గ్రామంలోని గిరిజనులకు, దమ్మాయ పాళెం గ్రామంలోని ఏభై మంది నిరుపేదలకు చీరలు, లుంగీలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నరేంద్ర బాబు మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా విద్యా దానం గొప్పదని పిల్లలను బాగా చదివించాలని ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని ఉద్బోధించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ కన్నెగంటి వసంత లక్ష్మి,ప్రధాన కార్యదర్శి గుండాల రోహిణీ కుమార్, కోశాధి కారి గుండాల శోభ,ట్రస్ట్ సభ్యులు గుండాల జయరామయ్య, బాలయ్య,దాసరి రమణయ్య, ఆది శేషయ్య, గోపాలయ్య, రాజీవ్ కృష్ణ, అశోక్ , నిర్మల,ఇందిరమ్మ,పద్మమ్మ గ్రామస్థులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశ కల్పనే ప్రభుత్వ లక్ష్యం: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నిరుద్యోగ యువతకు నైపుణ్యాలను పెంపొందించి తద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక డి.కె.డబ్ల్యూ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ ఆఫ్ మైనార్టీస్ ఆధ్వర్యంలో డ్రోన్ పైలట్లగా శిక్షణ పొందిన వారికి కలెక్టర్ చక్రధర్ బాబు సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు నైపుణ్యాలను పెంపొం దించి తద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో డ్రోన్ టెక్నాలజీలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం డ్రోన్ టెక్నాలజీని వ్యవసాయ రంగంలోనూ, డోరు డెలివరీలోను, రీ సర్వే కార్యక్రమాల్లో, అటవీ సంరక్షణలో వినియోగిస్తున్నా రన్నారు. నేడు జిల్లాలో 115 గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేశారన్నారు. పరిశ్రమల్లో, పోర్టుల్లో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. అందుకు అగుణం గా అవసరమైన శిక్షణా కార్యక్రమాలను అమలు చేస్తూ జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగ యువతికి ఉద్యోగాలు కల్పిస్తారన్నారు. అందులో భాగంగా డిస్ట్రిక్ట్ స్కిల్ డెవెలప్మెంట్ ప్లాన్ ను తయారుచేశారన్నారు. జాబ్ మేళా ద్వారా గ్రామీణ ప్రాంతాల యువత దగ్గరకి కంపెనీ ప్రతినిధులను తీసుకొచ్చి ఉపాధి కల్పించి వారి భవిష్యత్తుకి మంచి అవకాశాలు చూపుతారని తెలిపారు. నేడు చదువుతున్న సమయంలోనే యువతికి ఉద్యోగ అవకాశాలు మెరుగు పరుచుకునేందుకు విషయ అవగాహనతో పాటు సాంకేతిక పరిజ్ఞానంపై అవగా హన కలిగేలా ఇంటర్ షిప్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నేడు మహిళలు అన్నీ రంగాల్లో ముందంలో వున్నారని, ప్రతి రంగంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న శిక్షణా కార్యక్రమాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థిని ఇతరులకు ఆదర్శంగా నిలిచి ఓటర్ గా తమ పేరును నమోదుచేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్, విద్యార్థులకు సూచించారు. సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ డెవలప్ మెంటు ఆఫ్ మైనార్టీస్ మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎం.డి. మస్తాన్ వలి మాట్లాడుతూ, మైనారిటీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ డెవెలప్మెంట్ ఆఫ్ మైనార్టీస్ ద్వారా డ్రోన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అధ్వర్యంలో యువతకు డ్రోన్ పైలెట్ గా శిక్షణ ఇస్తున్నారన్నారు. అందులో భాగంగా మొదటి బ్యాచ్ లో 25 మందికి డ్రోన్ టెక్నాలజీ లో డ్రోన్ పైలెట్లగా శిక్షణ ఇచ్చి ఈ రోజు వారికి సర్టిఫికెట్లను ప్రదానం చేశారన్నారు. ఈ శిక్షణకి జిల్లా యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం డ్రోన్ టెక్నాలజీ లో మంచి డిమాండ్ వుందని, అందుకనుగుణంగా శిక్షణ పొందిన వారు తక్కువగా వున్నారని, నేటి యువత ప్రభుత్వం డ్రోన్ టెక్నాలజీలో అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కనక దుర్గ భవాని, జిల్లా ఉపాధి కల్పన అధికారి సురేష్ బాబు, డి.కె.డబ్ల్యూ. కళాశాల ప్రిన్సిపాల్ గిరి, శిక్షణ పొందిన డ్రోన్ పైలెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు సామాజిక తనిఖీ ప్రజా వేదిక

విశాలాంధ్ర- మర్రిపాడు: ఉపాధి హామీ పథకం కింద మర్రిపాడు మండలంలోని 24 పంచాయతీల లో 1-04-2020తేదీ నుండి 31-03-2022తేదీ వరకు జరిగిన పంచాయతీ రాజ్, సోషల్ ఫారెస్ట్, ఉపాధి హామీ పథకం, ఆర్ డబుల్ ఎస్, హౌసింగ్, పశు సంవర్ధక, వెలుగు, ఇతర డిపార్ట్మెంట్ కి సంబంధించి చేపట్టిన అభివృద్ధి పనులను 13, 14వ విడతల సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి నాగమణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సామాజిక తనిఖీ నివేదికను శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జరిగే బహిరంగ ప్రజావేదికలో నివేదిస్తారని పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ హాజరు కావాలని ఆమె కోరారు.

## టిడిపి నాయకుల కుమారుని కర్మక్రియలకు మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మండలంలోని ఆదూరుపల్లి గ్రామ పంచాయతీ టీడీపీ సీనియర్ నాయకులు కొమ్మి కృష్ణమనాయుడు కుమారుడు చంద్రశేఖర్ నాయుడు కర్మక్రియల కార్యక్రమంలో వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్లరామకృష్ణ కలసి పరామర్శించారు. వీరి తో పాటు తిరుపతి పార్ల మెంట్ అధికార ప్రతినిధి నువ్వుల శివరామకృష్ణ, ఆదూరుపల్లి సర్పంచ్ కొమ్మి జంగం నాయుడు, నియోజక వర్గ వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి ప్రసాద్, రాజశేఖర్, మధుసూదన్, నియోజక వర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, డక్కిలి మండల యూనిట్ ఇంచార్జ్ పోకూరు రమేష్, పూర్ణచంద్ర రెడ్డి, రేగడపల్లి వెంకటరత్నం పాల్గొన్నారు.

## ఇంటివద్దకే వైద్యం

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: రాష్ట్రప్రభుత్వం గ్రామాలలో ప్రతి ఇంటికి వైద్యసేవలు అనే లక్ష్యంతో ప్యామిలీ డాక్టర్ విధానాన్ని నూతనంగా ప్రవేశపెట్టారని ఈ విధానంలో 104సేవలు సచివాలయ పరిధిలోని అన్ని గ్రామాలకు అందుతాయని వలేటివారిపాలెంప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం డాక్టర్ మణిదీపిక అన్నారు. గురువారం మండలంలోని నేకునాంపురం సచి వాలయం లో ప్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా డాక్టర్ మణిదీపిక మాట్లాడుతూ 104సేవలలో దీర్ఘకాలిక జబ్బులకు చికిత్స అందించడమే కాకుండా నెలకు సరిపడా మందులు అందిస్తారన్నారు.104సేవలో ఒక డాక్టర్, ఎంఎల్.హెచ్.పీ. లు,ఏఎన్ ఎంలు, హెల్త్ అసిస్టెంట్‌లు సేవలు అందజేస్తారని తెలిపారు. కామెర్లు,రక్తపోటు, మధుమేహం, నేత్ర, ముక్కు, చెవి,గొంతు, తదితర వ్యాధులకు వైద్యం అందజేస్తారన్నారు. డాక్టర్ మణి దీపిక ఆధ్వర్యంలో రోగులను పరీక్షించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు , మణిదీపిక, వేణుగోపాల్, సూపర్వైజర్ బాలరాజు,హెల్త్ అసిస్టెంట్ బాషా, ఏ.ఎన్.ఎం.పి అనిత, యంఎల్ హెచ్ పీ ఎస్ కే. మదూష ఆశా కార్యకర్తలు వరలక్ష్మి, సుజాత, రాజేశ్వరి, వివిధ రాకాల వ్యాధులతో బాధపడుపడుతున్న ప్రజలు పాల్గొన్నారు.

## అక్షర చైతన్యం-2పై సమావేశం

విశాలాంధ్ర- ఉలవపాడు: కలెక్టర్ చక్రధర్ బాబు, జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి ఆదేశాలమేరకు ఉలవపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి యల్. చెంచులక్ష్మి ఆధ్వర్యం లో మండల కార్యాలయం లో అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్వైజర్ రవీంద్రనాథ్ రెడ్డి సమక్షంలో అక్షర చెతన్యం -2 కార్యక్రమంపై ఉలవపాడు మండలంలోని 16 సచివా లయాలకు సంబంధించిన వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లకు, మహిళా శిశు సంక్షేమ కార్యదర్శిలకు సంయుక్తంగా గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వాలంటీర్స్ ద్వారా నిరక్షరాస్యులను గుర్తించి, కార్యాచరణ ప్రణాళిక తయారు చేసుకొని అక్షరాస్యులుగా తయారు చేయాలని, జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో భాగంగా ప్రతి నిరక్షరాస్యుడు అక్షరాస్యుడు గా మారుతూ మనిషి కి ఒక మొక్క నాటి పర్యావరణం కాపాడాలని ఎంపీడీఓ సూచించారు. ఉలవపాడు మండల విస్తరణ అధికారి పాల్గొని వెల్ఫేర్ అసిస్టెంట్లకు, మహిళా పోలీసులకు అక్షర చైతన్యం -2 గురించి దిశా నిర్దేశం చేశారు. గతంలో జరిగిన అక్షర చైతన్యం గ్రామపంచాయతీ లో చాలా మందిని అక్షరాసులుగా తీర్చిదిద్దరంలో తనకున్న అనుభవాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమం లో జూనియర్ అసిస్టెంట్ జ్యోతి, అన్నీ సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్ లు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రిని జగన్ ప్రత్యేక హోదా అడగాలి: టీడీపీ

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: ఈనెల 11వ తేదీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నం పర్యటన సందర్భంగా రాష్ట్రంలోని వైసీపీ నాయకులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రధానమంత్రిని రాష్ట్రానికి ప్రత్యేక ఇవ్వాలని కోరుతున్నామని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీ జడ్పీ చైర్మన్ పి చంచల బాబు యాదవ్ పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రధానమంత్రిని అడిగే సత్తా వైసీపీ నాయకులకు ఉందా? అని ప్రశ్నించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా విశాఖ రైల్వే జోను, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటికలను చేయొద్దని, రాష్ట్రానికి విభజన హామీలను అమలు చేయాలని ప్రధానమంత్రి వద్ద డిమాండ్ చేయాలని కోరుతున్నామన్నారు. 2019 ఎన్నికలలో వైసీపీని గెలిపిస్తే 25 మంది పార్లమెంటు సభ్యులను గెలిపిస్తే కేంద్ర మెడ వంచైనా రాష్ట్రానికి ప్రత్యేక హెూదా తీసుకువస్తామని తెలియజెప్పిన ముఖ్యమంత్రి అధికారులకు వచ్చిన తర్వాత ప్రత్యేక హోదా గాని విభజన హామీలు గాని ఏ ఒక్కటీ కేంద్రంపై ఒత్తిడి చేయకపోవడం ఎన్నికల హామీలను అమలు చేయకపోవడమే జగన్మోహన్ రెడ్డి పభుత్వానికి రాష్ట్ర అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే రాష్ట్రానికి రావలసిన ప్రత్యేక హోదా, విశాఖ రైల్వే జోన్ కడప స్టీల్ ప్లాంట్ విభజన హామీలను వెంటనే అమలు చేయాలని కేంద్రంపై ఒత్తిడి చేయాలని ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## మిరప బొప్పాయి పంటల పరిశీలన

విశాలాంధ్ర- మర్రిపాడు: మరిపాడు మండలం పడమటి నాయుడు పల్లి గ్రామంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త సురేఖ దేవి, ఆత్మ డిపిడి శివన్నారాయణ మిరప , బొప్పాయి పంటలను పరిశీలించారు. ఇందులో భాగంగా మిరపలో రసం పీల్చు పురుగులు వలన కలిగే లక్షణాలు ,వైరస్ తెగుళ్ల వాటి ఉధృతి గురించి వివరించారు. ఇందులో భాగంగా పసుపు, తెలుపు, నీలం జిగురు అట్టలను వాడటం ద్వారా రసం పీల్చు పురుగులు అయిన పేను బంక, తామర పురుగు,తెల్ల దోమ,పచ్చ దోమ పురుగులను నివారించుట వీలవుతుందని తెలిపారు లింగా కర్షణ బుట్టలను వాడటం ద్వారా పంటకు హాని చేసే పురుగుల ఉధృతిని గమనించుకొని పురుగుల మందుల పిచికారీలను చేపట్టవచ్చని తెలిపారు. గ్రామంలోని రైతులకు ఉచితంగా జిగురు అట్టలను, లింగాకర్షక బుట్టలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ బాలాజీ నాయక్, వ్యవసాయ అధికారి రామ్మోహన్ ,శ్రీధర్ రెడ్డి , వివిఎ ప్రశాంతి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఆటో స్టాండ్ కల్పించండి.. సబ్ కలెక్టర్ కు వినతి

విశాలాంధ్ర-కందుకూరు: ఏఐటీయూసీ అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ కు పట్టణంలో స్టాండ్ అవకాసం కల్పించాలని ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు గురువారం సబ్ కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆటో వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు బి సురేష్ బాబు మాట్లాడుతూ తమ జీవన ఉపాధి కోసం పట్టణంలో ఆటో నడుపుతూ జీవిస్తున్న కార్మికులకు ప్రభుత్వ వైద్యశాల మరియు ఆర్టీసీ డిపో, కోవూరు రోడ్డు, కోటారెడ్డి హాస్పిటల్ వద్ద స్టాండ్ అవకాసం కల్పించాలని సబ్ కలెక్టర్ శోభిక దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా స్పందిస్తూ వెంటనే మీ సమస్య పరిష్కరిస్తామని ఆటో కార్మికులకు హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మాల్యాద్రి, ఓంకారం మాట్లాడుతూ అసలే రాష్ట్రంలో డీజిల్ పెట్రోల్ ధరలు పెరగటం వలన నిత్యవసర వస్తు ధరలు కూడా పెరిగాయని అందువలన ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ప్రభుత్వం మాకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు ఎస్ కే నజీర్, జిలాని, మల్లికార్జున, నరసింహ పాల్గొన్నారు.

## ప్రైవేటు స్కూలు ఘటనలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సంఘటనపై సమగ్ర విచారణ జరిపి పాఠశాల యాజమాన్యంపై టీచర్‌పై చర్యలు తీసుకోవాలని ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసింది. గతంలో కావలి పట్టణంలో శ్రీ చైతన్య స్కూలు లో ఫీజులు లేదని 12 మంది విద్యార్థుల్ని పై పాఠశాల యాజమాన్యం అమానుష వైఖరి ముందే ఈ ఘటన జరగడం అత్యంత దురదృష్టకరం అన్నారు. మొన్న విజయవాడ శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ నిన్న అనంతపూర్ నారాయణ జూనియర్ కాలేజీ నేడు రవీంద్ర భారతి స్కూలు గత రెండు నెల క్రితం కావలి శ్రీ చైతన్య పాఠశాల పై ఎటువంటి చర్యలు తీసుకోకుండా విచారణ నివేదికను బహిర్గతం చేయని జిల్లా విద్యాశాఖ పనితీరును తాము గర్హిస్తున్నా మని, ఇకనైనా జరిగిన ఈ ఘటనలపై సమగ్ర విచారణ జరిపి పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని మరొకమారు కోరుతున్నామన్నారు. ప్రవేటు పాఠశాలల కళాశాలల యాజమా న్యాల బోధన బోధనేతర సిబ్బంది మానసిక పరిస్థితులపై సంబంధిత డాక్టర్ల ద్వారా వైద్య పరీక్షలు చేయించాలని మరొక మారు జిల్లా, రాష్ట్రంలో ఇటువంటి ఘటనలు పురావతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని ది పేరెంట్స్ అసోసియేషన్ నాయకులు మలి రెడ్డి కోటా రెడ్డి, నరహరి యస్, హరి ప్రసాద్ తదితరులు కోరారు.

## జిల్లా సహకార వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా సహకార శాఖ అధికారులు 69వ సహకార వారోత్సవాల పోస్టర్లను మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. గురువారం ఉదయం నెల్లూరు లోని మంత్రి క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన సహకార శాఖ అధికారులు మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, సహకార వారోత్సవాలు వాల్ పోస్టర్లను మంత్రిచే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి తిరుపాల్‌రెడ్డి, ఎన్ డి సిసి బ్యాంక్ సీఈవో శంకర్ బాబు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్యాన్నదానం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరులోని మహావిష్ణువు, అయ్యప్పస్వామి దేవాలయం లో ఈనెల 26 వ తేది నుండి డిసెంబరు 5 వరకు మాల ధరించి దీక్ష భూనిన స్వాములకు నిత్యాన్నదానంలో భాగంగా గురువారం రాపూరు మండలం లోని తుమాయి గ్రామ సర్పంచ్ మోహన్ కుటుంబ సభ్యులు నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా మహా విష్ణువు పాదాల చెంత కార్తీక మాసం అంతా గోత్ర నామాలు, ప్రత్యేక పూజలు, సాయంత్రం మం త్రోచ్ఛారణల తో ఆకాశ దీపారాధన, నవంబర్ 14వతేది ఆ లయ ప్రాంగణంలో అయ్యప్పస్వామి మకరపూజ నిర్వహిస్తామని గురువారం రాత్రి రాపూరు మేజర్ పంచా యతీ లోని రామిరెడ్డి పల్లి వాస్తవ్యులు రాపూరు పట్టణంలో అంకమ్మతల్లి మొబైల్ షాపు యజమాని మహేష్, అయ్యప్పస్వామి మకర పూజలు, భజనలు, జ్యోతి, పదునెట్టాం బడి, కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. శుక్రవారం నిత్యాన్నదాన కార్యక్రమంలో దాత మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు అన్నదానం నిర్వహిస్తున్నారు.

## మంత్రికి విమానాశ్రయ సిబ్బంది శుభాకాంక్షలు

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి పుట్టి న రోజు సందర్భంగా తిరుపతి విమానాశ్రయం లో ఇండిగో, విమానాశ్ర య సిబ్బంది మంత్రికి శుభాకాంక్షలు తెలిపి కేక్ తినిపించారు.

## జగన్ సర్కార్ లో ప్రజా సమస్యలు పరిష్కారం

### రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి

విశాలాంధ్ర- కోవూరు: గ్రామ స్వరాజ్యం గాంధీ కల, వైస్ జగన్మోహనరెడ్డి నిజం చేసి సచివాలయం ద్వారా ప్రజలు కు సేవలు అందించడంలో సఫలీకృతు లయ్యారని వేగూరు గ్రామంలో గడప గడప లో రాజ్యసభ సభ్యులు, వైసీపీ జిల్లా అధ్యక్షులు, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం మూడవరోజుఎమ్మెల్యే ప్రసన్న పర్యటన లో ముఖ్య అతి తిగా వేమిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. జగన్ ప్రభుత్వం, ప్రజలు కోసము కష్టం పడి పనిచేస్తుందని, సచివాలయం లు వ్యవస్థ ద్వారా, ప్రజా సమస్యలు సులభం అయిందని, గడప గడప ఒక అద్భుతమైన చరిత్ర అని అన్నారు. వేగూరు గ్రామాన్ని దత్తత తీసుకోమని ఎమ్మెల్యే ప్రసన్న కోరిన వెంటనే వేమిరెడ్డి అంగీకరించారన్నారు. దీంతోగ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వెంటనే,25లక్షలు రూపాయలు అమౌంట్ ను అభి వృద్ధికి ప్రకటించారు. గతంలో భూ కైలాసంకు 40లక్షలు రూపాయలు ఇచ్చినట్లు ఎంపీ తెలిపారు. దీనికి చెందిన పనులు జరుగుతుంది లేదా ఆరా తీశారు.

ప్రసన్నను, ఈ సారి గెలిపించండి..

ప్రజా సమస్యలు పట్ల ఎప్పటి కప్పుడు స్పందించి నిరంతరం శ్రమిస్తున్న కోవూరు ఎమ్మెల్యే మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ని రానున్న ఎన్నిక ల్లో భారీ మెజారిటీ తో గెల్పించి వైస్సార్ ప్రభుత్వం చేస్తున్న మేలును ఆదర్శంగా తీసు కోవాలన్నారు. సంక్షేమ పథకం లు పంపిణిలో, సీఎం జగన్ ఎంతో కష్టపడి పని చేస్తున్నారని వేమిరెడ్డి అన్నారు. మంచి ఎమ్మెల్యే ప్రసన్న కృషికి ఫలితం ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమం లో డిఏఏబి చైర్మెన్, దొడ్డంరెడ్డి నిరంజన్ రెడ్డి, డీసీఎంఎస్ వీరి చలపతి రావు, తహసీల్దార్. పద్మజ, ఎంపీడీఓ శ్రీహరి, జడ్పీటీసీ శ్రీలత, ఎంపీపీ పార్వతి, వైస్ ఎంపీపీ, శివుని నరసింహులు రెడ్డి, పిఏసీఎస్ పడుగు పాడు ప్రెసిడెంట్, రామిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, డిఎల్‌డిఏ డైరెక్టర్, కాటంరెడ్డి దినేష్ రెడ్డి, ఏఎంసీ చైర్మెన్, రాదా కృష్ణ రెడ్డి, వైసీపీ నాయకులు, వేగూరు చంద్ర, మహేష్ యాదవ్, శివ, మోషే, వేమరెడ్డి, వివిధ శాఖ అధికారులు, వాలంటీర్స్, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ జెన్‌కో ప్రైవేటీకరణ టెండర్లను రద్దు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఏపీ జెన్‌కో శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్ కేంద్రం ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటం 300 రోజులకు చేరుకుంది. 300 రోజుల పోరాట సభ ఏపీ జెన్‌కో గేటు వద్ద గురువారం గోగుల శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఏపీ జెన్‌కో ఉద్యోగులు కార్మికులు పెద్ద ఎత్తున గేటు వద్ద బైఠాయించారు.యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, పవర్ జేఏసీ రాష్ట్ర నాయకులు దుగ్గిరాల సూరిబాబు ప్రసంగిస్తూ ఏపీ జెన్‌కో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని పవర్ జేఏసీ నిర్ణయించిందని, జెన్‌కో పోరాటానికి పూర్తిస్థాయి సంఘీభావం ప్రకటిస్తున్నట్లు తెలియజేశారు. ఏపీ జెన్కో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడుతామని, ఏపీ జెన్‌కో ను ప్రభుత్వ రంగంలోనే ఉంచాలని, జన్ కో ప్రవేటీకరణ టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఎం. మోహన్ రావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మిసురేంద్ర, ఏఐఎఫ్టియు న్యూ జిల్లా అధ్యక్షులు పి. యానాదయ్య ఈ సందర్భంగా ప్రసంగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అక్టోబర్ 27వ తేదీ జెన్‌కో మూడవ యూనిట్‌ను జాతికి అంకితం చేశారని ,మొత్తం మూడు యూనిట్లను కలిపి ప్రైవేటు టెండర్లు పిలిచి అదానికి అంకితం చేయడం సిగ్గుచేటని, ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. టెండర్లను పిలిచి ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడితే ఏపీ జెన్‌కోను ముట్టడించేందుకు సైతం వెనుకాడేది లేదని ,పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. భూ నిర్వాసితులకు శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని, కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేయాలని ,నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని ,ఏపీ జెన్కో ప్రైవేటీకరణ జరిగితే ఈ సమస్యలను గురించి పట్టించుకునే నాధుడే ఉండడని, ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా అందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఏపీ జెన్‌కో మేనేజ్మెంట్, రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల మధ్య చీలికలు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నదని ,ఈ కుయుక్తులను కార్మికులందరూ ఐక్యంగా తిప్పి కొట్టాలని పేర్కొన్నారు .ఏపీ జెన్‌కో జేఏసీ, పరిరక్షణ కమిటీ కార్మికుల పోరాటానికి అండగా ఉంటుందని ,కార్మికులు మరింత పట్టుదలగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గడ్డం అంకయ్య ,నక్క రాదయ్య, బి మోహన్ రావు, టిడిపి నాయకులు కాంతారావు, వి గంగాధర్, ఏపీ జెన్కో జేఏసీ నాయకులు సిహెచ్ .ఆదిశేషయ్య ,ఎం .రవీంద్ర, ఏ అనిల్ ,భాస్కర్, సునీల్ ,నక్క మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు సేవాభావం ఉట్టిపడేలా వినూత్న రీతిలో జరిగాయి. గురువారం ఉదయం నెల్లూరు డైకస్ రోడ్డులోని మంత్రి క్యాంపు కార్యాలయానికి జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు మంత్రికి వినూత్న రీతిలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తన జన్మదినం సందర్భంగా ఎలాంటి ఆర్భాటాలు చేయొద్దని, విద్యార్థులకు ఉపయోగపడే సామగ్రి అందించాలని, సేవా కార్యక్ర మాలు చేపట్టాలని మంత్రి ఇచ్చిన పిలుపునకు అనూహ్య స్పందన లభించింది. మంత్రికి శుభాకాంక్షలు తెలిపేందుకు విచ్చేసిన పలువురు ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పుస్తకాలు దుప్పట్లు, స్వెట్టర్లు, బ్యాగులు, జామెంట్రీ బాక్సులు, ప్లేట్లు, గ్లాసులు, ఆటవస్తులు తదితర విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తనను కలిసేందుకు వచ్చిన ప్రతి ఒక్కరినీ మంత్రి కాకాణి ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా తన పిలుపుమేరకు అభిమానులు అందజేసిన స్వెట్టర్లను, దుప్పట్లను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇంతకాలం తాను జరుపుకున్న జన్మదినాలు ఒక ఎత్తని, ఈ జన్మదినం తన మదిలో చిరస్థాయిగా నిలిచిపోతుందని చెప్పారు. మంత్రి జన్మదినం సందర్భంగా జిల్లా అంతటా దేవాలయాల్లో, మసీదుల్లో, చర్చిలలో పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పలు సేవా కార్యక్ర మాలను చేపట్టారు. ప్రభుత్వ వసతి గృహాల్లో, వృద్ధాశ్రమాల్లో దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ముందుగా భారీ కేక్ ను కట్ చేసిన మంత్రి, తన జన్మదిన వేడుకలను పేదలు, విద్యార్థులతో కలిసి జరుపుకున్నారు.

## ఉపాధ్యాయునికి సంతాప సభ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మండల పరిధిలోని పొంగూరు కండ్రిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునికిగా పనిచేస్తూ చిన్న వయసులో అనారోగ్యంతో మరణించిన మందాడి నరసింహులు నాయుడు అకస్మాత్ మృతికి చింతిస్తూ మర్రిపాడు మండల ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటలకు మర్రిపాడు మండల కేంద్రంలోని యుటిఎఫ్ భవనంలో సంతాప సభ నిర్వహిస్తారని ఉపాధ్యాయ బృందం తెలిపింది. అనంతరం రక్తదాన శిబిరం కూడా ఏర్పాటు చేస్తారని మండల యూటీఎఫ్ సభ్యులు,సోదర ఉపాధ్యాయ సంఘాల నేతలు ఉపాధ్యాయ మిత్రులు, శ్రేయోభిలాషులు, ఆత్మీయులు,వారి సేవలను స్మరించుకుని నరసింహులు నాయుడు కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని ఉపాధ్యాయుల బృందం కోరింది.

## ఘనంగా కాకాని జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- ముత్తుకూరు: రాష్ట్ర వ్యవసాయ శాఖ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలో నాయకులు పలుచోట్ల నిర్వహించారు. దమ్మాయిపాలెం ఉన్నత పాఠశా లలో ఉప సర్పంచ్ పి. మురళి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ముందు కేక్ కట్ చేసి మంత్రి 58వ జన్మదిన శుభాకాంక్షలు విద్యార్థులకు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను, పెన్సిళ్లు, పెన్నులు పంపిణీ చేశారు. స్కూల్ కు మంచినీటి కోసం వాటర్ క్యాన్లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురు ప్రసాద్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రాజేష్ స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రికి అభినందనలు

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: వ్యవసాయ శాఖా మాత్యులు కాకాణి గోవర్ధన రెడ్డి జన్మదిన శుభ సందర్భంగా వారి స్వగృహములో పలువురు గౌరవపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యానశాఖ 50 శాతం వాటా, ఐ.టి.డి.ఏ 50 శాతం వాటాతో వెరసి గిరిజన రైతులకు రూ.120000 విలువ కల్గిన 1000 ప్యాకెట్ల కూరగాయల విత్తనాలను ఈ సందర్భంగా ఉచితంగా పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారిణి, ఐ.టి.డి.ఏ (యానాదులు), నెల్లూరు డా.రాణి మంద, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి పి.బి.కె.పరిమళ, ఐ.టి.డి.ఏ. ఏ.పి.ఓ (మత్స్య) యు.శ్రీనివాసులు, ఏ.పి.ఓ (ఉ) శ్రీ ఖలీమ్ పాల్గొన్నారు.